18వ
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శుక్రవారం,31 జనవరి 2025
8 పేజీలు

## ఎన్డీఏ కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌ని గెలిపించాలి



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** ఎన్డీఏ కూటమి బలపరిచిన పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ జల వనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కార్యాలయంకు గురువారం విచ్చేశారు. తనను ఎలక్షన్‌లో మంచి మెజార్టీతో గెలిపించమని అందరిసహాయ సహకారాలు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉండి మాజీ శాసనసభ్యులు,జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రామరాజు,జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి,జనసేన నాయకులు బొణం చినబాబు, ఉన్నమట్ల కపర్ది, ఎర్రం శెట్టి పద్మారావు,మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, పాలవలస తులసిరావు తదితరులు పాల్గొన్నారు.

### పట్టభద్రుల ఎన్నికల నియమావళి

# ఖచ్చితంగా పాటించాలి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఉమ్మడి తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల షెడ్యూల్ విడుదలైనందున ఆయా ప్రాంతాల్లో ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారాఏలూరు,పశ్చిమగోదావరి,తూర్పుగోదావరి,కాకినాడ,డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ,అల్లూరి సీతారామరాజు, జిల్లాలలోని డిఆర్‌ఓలు, ఆర్డివోలు, తదితరులతో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ,ఎన్నికల ప్రవర్తనా నియమావళి అంశాలపై సమీక్షించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్లకు సంబంధించి వెయ్యికి పైగా ఓటర్లు ఉంటే వేరే పోలింగ్ స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాధనలు ఈనెల 31వ తేదీన సమర్పించాలన్నారు. ఈ ప్రతిపాధనలు రాజకీయ పార్టీల సమావేశంలో నిర్ణయం తీసుకొని సమర్పించాల్సి వుంటుందన్నారు. బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ కు సంబంధించిన స్టేషనరి సరఫరా, పోస్టల్ బ్యాలెట్,మోడల్ కోడ్ గురించి తహశీల్దార్లకు, నోడల్ అధికారులైన యంపిడివోలకు వివరించారు. ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ వెలువడినందున మోడల్ కోడ్ అమల్లోకి వచ్చిందన్నారు. ఈ దృష్ట్యా ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రైవేటు ప్రాంతాల్లో రాజకీయ పార్టీలు, నేతలకు సంబంధించిన ప్లేక్సీలు, హోర్డింగ్‌లు,గోడరాతలను పూర్తిస్థాయిలో తొలగించాలన్నారు. ఎటువంటి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ప్రారంభోత్సవాలు జరుపకూడదని,బహిరంగ సభలు,సమావేశాలు నిర్వహణకు అలాగే లౌడ్ స్పీకర్లకు ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. ఓటర్ల క్లైయిమ్స్, అభ్యంతరాలు ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలియజేయాలన్నారు. తహశీల్దార్లు పోలింగ్ స్టేషన్లను సందర్శించి అక్కడున్న మౌలిక సదుపాయాలను పరిశీలించాలన్నారు.ఓటరుగా ఇంకా నమోదు కానివారు నామినేషన్ల ధాఖలు ముందువరకు ధరఖాస్తులు చేసుకోవచ్చుని, ఏ ఒక్క ధరఖాస్తు పెండింగ్ లేకుండా చూడాలన్నారు. ఈ ఎన్నికలకు ఏలూరు జిల్లా డిఆర్‌ఓ వి.విశ్వేశ్వరరావు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తారని ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన సందేహాలు ఉంటే వారిని సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

### 3న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల

# నోటిఫికేషన్

### ప.గో.జిల్లాలో 69,884 మంది ఓటర్లు : జిల్లా కలెక్టర్



**భీమవరం,మేజర్‌న్యూస్** :తూర్పు – పశ్చిమ గోదావరి జిల్లాల పట్టబద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నిక కోసం ఈ నెల 29న షెడ్యూల్ వెలువడినందున ఆరోజు నుంచే ఎన్నికల కోడ్ అమలులోనికి వచ్చిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఈ ఎన్నిక కోసం ఏలూరు జిల్లా కలెక్టర్ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తారని, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, కాకినాడ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ, అల్లూరి సీతారామరాజు జిల్లాల డిఆర్‌ఓలు సహాయ రిటర్నింగ్ అధికారులుగా వ్యవహరించనున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 3న ఏలూరు జిల్లా కలెక్టర్ నోటిఫికేషన్ విడుదల చేస్తారని, నామినేషన్ల స్వీరణ ఏలూరు కలెక్టరేట్ నందు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉంటుందని,ఫిబ్రవరి 10వ తేదీ ఆఖరు తేదీయని (ప్రభుత్వ సెలవు దినాలు

- తరువాయి 2లో..

### జాతీయ రహదారిలో సర్వీస్ రోడ్, ఫ్లైఓవర్ నిర్మాణానికి నిధుల మంజూరుకు డిపిఆర్

**- ఎంపీ పుట్టా మహేష్‌కు తెలిపిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లా పరిధిలో గల 216 హెచ్ జాతీయ రహదారిలో సర్వీస్ రోడ్, ఫ్లై ఓవర్, కల్వర్టుల నిర్మాణానికి అవసరమైన నిధుల మంజూరుకు డీపీఆర్‌లో చేర్చినట్లు రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి లేఖ ద్వారా ఎంపీ పుట్టా మహేష్ కుమార్‌కు తెలియజేశారు. నూజివీడు నుంచి ముసునూరు మీదుగా ఏలూరు వెళ్లే రహదారిలో మచిలీపట్నం పోర్టుకు సరుకు రవాణా చేసే వాహనాల వల్ల ఏర్పడే ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి తుక్కులూరు నుంచి

- తరువాయి 2లో..

## గిరిజన ప్రాంతాల్లో విద్యా, వైద్య వ్యవస్థలు పటిష్టం





**- పదోతరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి**

**- కె.ఆర్.పురం ఐటిడిఏను రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలపాలి**

**ఏలూరు,మేజర్‌న్యూస్:** గిరిజన ప్రాంతాల్లో విద్యా, వైద్యం ,ఇతర మౌలిక సదుపాయాలను పటిష్టం చేసేందుకు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్విసంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో కె.ఆర్.పురం ఐటిడిఏ పరిధిలో విద్యా,వైద్యం, మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ వెట్రిసెల్వి సమీక్షించారు.ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ రాష్ట్రంలోనే ఆదర్శ ఐటిడిఏగా కె.ఆర్.పురం ఐటిడిఏ ను నిలిపే దిశగా అన్ని శాఖలు సమన్వయంతో సమీష్టి కృషి చేయాలన్నారు.ఐటిడిఏ పరిధిలో విద్యుత్ సౌకర్యం లేని ఏఒక్క గిరిజన గ్రామం ఉండకూడదన్నారు. గిరిజన ప్రాంతంలో రోడ్డు కనెక్టవిటి, టెలిఫోన్ కనెక్టవిటీ, అంతర్గత రహదారులు, త్రాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలను వేగవంతంగా అభివృద్ధి పర్చాలన్నారు. సమావేశంలో పీసా గ్రామ ఎన్నికల నిర్వహణపై సమీక్షించారు.

**– పదోతరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించండి –** కేవలం గురుకుల, ఆశ్రమ పాఠశాలలే కాకుండా గిరిజన ప్రాంతంలోని అన్ని విద్యాసంస్థల్లో విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపర్చాలన్నారు. పదోతరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలనే ధృక్పధంతో కృషిచేయాలన్నారు.

**– మెరుగైన వైద్య సేవలు అందించాలి –**గిరిజన ప్రాంతాల్లో వైద్యంపై మరింత ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. మాతా శిశు మరణాలు నిర్మూలనకు కృషిచేయాలన్నారు.గర్భిణీలు, బాలింతల విషయాల్లో దృష్టి పెట్టాలన్నారు. నెలలు నిండిన గర్భిణీల కోసం ప్రత్యేక ఏర్పాట్లు

- తరువాయి 2లో..

# పోలవరం నిర్వాసితులను జల సమాధి చేస్తే చూస్తూ ఊరుకోం

– పూర్తి పరిహారం పునరావాసం తర్వాతే ప్రాజెక్ట్ పనులు చేపట్టాలి
– సిపిఎం రాష్ట్ర మహాసభల పతాక ప్రచార జాతా కార్యక్రమంలో వక్తలు డిమాండ్

**ఏలూరు,మేజర్‌న్యూస్:** పోలవరం ముంపు మండలాల నిర్వాసితుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు విఫలం అయ్యాయని సిపిఎం రాష్ట్రనాయకులు దడాల. సుబ్బారావు విమర్శించారు. ఫిబ్రవరి 1,2,3 తేదీల్లో నెల్లూరులో జరగనున్న సిపిఎం 27వ రాష్ట్ర మహాసభల సందర్భంగా పోలవరం నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కూనవరం మండలం బొజ్జరాయి గూడెం నుండి బుధవారం ఉదయం ప్రారంభమైన పోలవరం నిర్వాసితుల పతాకజాత గురువారం సాయంత్రం ఏలూరు చేరుకుంది. ఈ సందర్భంగా ఏలూరు పాత బస్టాండ్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ లింగరాజు,కే శ్రీనివాస్, పి.రామకృష్ణ, డిఎన్‌విడి ప్రసాద్ లు జాతా కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సభలో దడాల సుబ్బారావు మాట్లాడుతూ గతంలో రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రెస్, టిడిపి, వైయస్సార్ పార్టీల వల్ల రాష్ట్రం ఏమాత్రం అభివృద్ధి చెందలేదని, ఇప్పుడు ప్రభుత్వం బిజెపితో జతకట్టడం మతోన్మాదం రాష్ట్రంలో మొదలైందని తెలిపారు. అప్పుడు చంద్రబాబు నాయుడుకి పోలవరం ప్రాజెక్టు ఏటీఎం లా పనిచేస్తుందని స్వయంగా మోడీ విమర్శిస్తే ఇప్పుడు మళ్లీ బిజెపితో చంద్రబాబు జతకట్టటం చూస్తే ఇద్దరికీ సిగ్గు లేదని అనిపిస్తుంది అన్నారు. సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఏ రవి మాట్లాడుతూ ఈ మహాసభలు సిపిఎం పార్టీ బలోపేతం కోసం కాదని, యావత్ రాష్ట్రం అభివృద్ధి కోసం ఉద్యమాలు నిర్మించేందుకు,వాటి అమలుకు ప్రణాళికలు రచించేందుకు జరుగుతున్నాయన్నారు. 2017




నాటికి 18 సంవత్సరాలు నిండిన వారికి మాత్రమే పరిహారం ఇస్తామని అంటున్నారని, ఇప్పుడు అనేకమంది 18 సంవత్సరాలు నిండిన వారు ఉన్నారని, వారందరికీ పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంత సిపిఎం నాయకులు పిసంతోష్ మాట్లాడుతూ పోలవరం నిర్వాసితుల త్యాగాలు రాష్ట్ర ప్రజలంతా గుర్తించి, వారికి మద్దతుగా నిలవాలని కోరారు. జాతలో లోతా రామారావు,సీసం సురేష్, నాగమణి, శాంత కుమారి, వీరాయమ్మ తదితరులు పాల్గొనగా సభలో స్థానిక నాయకులు రవి కిషోర్, రామాంజనేయులు, వివిఎన్ ప్రసాద్, వైయస్ కనకారావు, పి ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.

# జ్యూట్ ఉత్పత్తులు,పేపర్ క్లాత్ బ్యాగులు ఉపయోగించాలి

ఏలూరు,మేజర్‌న్యూస్: స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులకు విస్తృతమైన మార్కెటింగ్ సౌకర్యాన్ని కల్పించే ఉద్దేశంతో ఆన్లైన్ విధానాన్ని,స్మార్ట్ విధానాన్ని అవకాశం కల్పించారు. మూడు నెలలుగా కసరత్తు చేసి సెర్ప్ అధికారులు ఆన్లైన్లో వివిధ వివిధ ఉత్పత్తులు తయారు చేసే వ్యక్తులతో ఒప్పందం చేసుకున్నారని శ్యాం ప్రసాద్,సిటీ కోఆర్డినేటర్ మెప్మా, ఎం అఖిల్ డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ మెప్మా తెలిపారు. స్థానిక లంకపేటలోని జోన్స్ ఎంటర్ప్రైజెస్ జ్యూట్ బాగ్స్ మేకింగ్ సెంటర్ ను గురువారం సందర్శించారు. కాగా సిబ్బందికి అవగాహన కల్పించి జూట్ ఉత్పత్తులను ఆన్లైన్ ద్వారా మార్కెట్లో ప్రమోట్ చేస్తున్నారని జోన్స్ ఎంటర్ప్రైజెస్ ఎండి పెరికె దీన గ్లాడి తెలిపారు.ఈ కార్యక్రమంలో సింధూర గ్రూపు సభ్యురాలు పోతురాజు మేరీ తనుజ ఆహార పదార్థాలు ఈసెంటర్లో ప్రదర్శించారు.లంక పేట ఆర్‌పి అనురాధ పాల్గొన్నారు.సెయింట్ జాన్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు పెరికె వరప్రసాదరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో



భాగంగా జ్యూట్ ఉత్పత్తులు, జూట్ బ్యాగ్స్ అందరూ ఉపయోగించాలని, ప్లాస్టిక్ ని నిషేధించాలని, ప్లాస్టిక్ వాడుకోవడం వల్ల ఇరవై ఒక్క రకాల క్యాన్సర్ వ్యాధులు వస్తున్నాయని అన్నారు. పేపర్ క్లాత్, జ్యూట్ బ్యాగ్స్ వాడాలని పిలుపునిచ్చారు.

# ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థిగా న్యాయవాది చిక్కా భీమేశ్వరరావు పోటీ





**భీమవరం,మేజర్‌న్యూస్:** ఉమ్మడి తూర్పు,పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయబోతున్న ప్రముఖ న్యాయవాది భీమేశ్వరరావు చిక్కా గురువారం ఉదయం భీమవరం బార్ అసోసియేషన్ వద్ద కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాది భీమేశ్వరరావు ప్రచురించిన క్యాలెండర్ను బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అడపా ప్రసన్న కుమార్ లైబ్రరీ సెక్రెటరీ కంది గట్ల నాగరాజు విడుదల చేశారు. ఈ సందర్భంగా న్యాయవాది చిక్కా భీమేశ్వర రావు మాట్లాడుతూ ఫిబ్రవరి నెలలో జరగబోవు గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నాని తనకు మద్దతు ఇచ్చి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి ఎంఎల్సీగా గెలిపించ వల్సిందిగా కోరారు ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు జోసఫ్ రాజు ఆర్ శ్రీనివాస్ ,వై మోహన్ రావు,సతీష్ కుమార్,షేక్ రోషన్ ,తదితరులు పాల్గొన్నారు. బీసీ కులాల ఐక్య వేదిక నాయకులు వీరవల్లి శ్రీనివాసరావుని కలిసి మద్దతు కోరినట్లు భీమేశ్వర రావు తెలిపారు.

# 3న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్

మొదటిపేజి తరువాయి

మినహా), 11న స్క్రూటినీ, 13న ఉపసంహరణకు అవకాశం ఉందని తెలిపారు. ఫిబ్రవరి 27న ఎన్నిక ఉదయం 8 గంటల నుండి మద్యాహ్నం 4 గంటల వరకు జరుగుతుందని,ఓట్ల లెక్కింపు మార్చి 3న ఉంటుందని, మార్చి 8 లోపల ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందని స్పష్టం చేసారు. ఎన్నికల నిర్వహణపై గురువారం అధికారులతో కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించి పలు ఆదేశాలను జారీ చేసారు. తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్ లను ఆర్.డి.ఓ లు గుర్తించాలని తెలిపారు. తహసిల్దార్లు, స్టేషన్ హౌస్ ఆఫీసర్లు వెంటనేతమ పరిదిలోనున్న పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి,అన్నిరకాల వసతులు ఉన్నవి లేనిది తనిఖీ చేసుకోవాలని తెలిపారు. వాహనాల కోసం, బాలెట్ బాక్సల కోసం ఇండెంట్ పెట్టాలని తెలిపారు. బాలెట్ పేపర్ ద్వారా ఓటింగ్ జరుగుతుంది కావున బాలెట్ బాక్సలను తనిఖీ చేసి ఆయిలింగ్ చేసి సిద్ధంగా ఉంచాలని తెలిపారు. జిల్లాలో 93 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని,జిల్లాలోని 20 మండలాల్లో మొత్తం 69,884 మంది పట్టభద్రుల ఓటర్లు ఉన్నారని, వారిలో 39,780 మంది పురుషులు కాగా, 30,103 మంది మహిళా ఓటర్లు, ఒక ట్రాన్స్ జెండర్ ఉన్నారని తెలిపారు. ఫారం–18లో గ్రాడ్యుయేట్ల పేర్లను చేర్చడానికి దరఖాస్తులను ఫిబ్రవరి 10వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించడానికి చివరి తేదీ వరకు స్వీకరించవచ్చునని తెలిపారు.

# జాతీయ రహదారిలో సర్వీస్‌రోడ్,ఫ్లైఓవర్ నిర్మాణానికి నిధుల మంజూరుకు డిపిఆర్

మొదటిపేజి తరువాయి

నూజివీడు మున్సిపల్ ఏరియా ముగింపు వరకు ఆరు కిలోమీటర్ల మేర సర్వీస్ రోడ్డు కనెక్టివిటీ, తుక్కులూరు సమీపంలోని 69వ కిలోమీటరు వద్ద ఫ్లై ఓవర్ నిర్మాణం, భారీ వర్షాల సమయంలో పోటెత్తే వరదల వల్ల వ్యవసాయ భూములు కోతకు గురై రైతులు నష్టపోతున్నందున 70.465 కిలోమీటరు వద్ద ఉన్న కల్వర్టును కూల్చివేసి 70.385 కిలోమీటర్ వద్ద కల్వర్టు నిర్మించి వరదనీటి ప్రవాహాన్ని మళ్లించాలని ఎంపీ గత ఏడాది సెప్టెంబరు 25న రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఎంపీ విజ్ఞప్తికి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి సానుకూలంగా స్పందించారు. 216 హెచ్ జాతీయ రహదారిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను డీపీఆర్‌లో చేర్చామని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం వార్షిక ప్రణాళికలో నిధుల మంజూరు పరిశీలనలో ఉందని రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి లేఖ ద్వారా ఎంపీ కి సమాధానం ఇచ్చారు.తన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోడీ,కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికి ఎంపీ మహేష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# గిరిజన ప్రాంతాల్లో విద్యా, వైద్య వ్యవస్థలు పటిష్టం

మొదటిపేజి తరువాయి

చేయాలన్నారు. ఐరిస్క్ కలిగిన గర్భిణీలకు సురక్షిత ప్రసవాలు జరిగేందుకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలన్నారు. ఇందుకోసం ముందస్తుగా వారిని గుర్తించి సంబంధిత యాప్ లో నమోదు చేయాలన్నారు. ఐటిడిఏ పరిధిలో 104,108 తల్లీ,బిడ్డ సేవలను సమీక్షించారు.అదేవిధంగా మలేరియా, డెంగ్యూ,ఫైలేరియా, చికెన్ ఫాక్స్, వంటి వ్యాధుల నిర్మూలనపై చేపట్టిన చర్యలపై సమీక్షించారు.

**– మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టిపెట్టాలి** –మన గిరిజన ప్రాంతం అంతా మారుమూల ప్రాంతం కాదని ఇక్కడ అభివృద్ధి చేయడానికి ఎంతో పరిధి ఉందన్నారు.దీనిని దృష్టిలో ఉంచుకుని గిరిజన ప్రాంతంలో అవసరమైన మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. రానున్న నూరు రోజుల్లో చేపట్టే కార్యక్రమాలపై కార్యాచరణను రూపొందించు కోవాలన్నారు. ఆదిశగా ప్రగతిచూపించాలన్నారు. సమావేశంలో ఐటిడిఏ పివోకె.రాములు నాయక్ ఏపివో పి.వి.ఎస్. నాయుడు, ట్రైబుల్ వెల్ఫేర్ ఇఇ లత, ట్రైబుల్ వెల్ఫేర్ ఎస్డిసి ఐ.కిషోర్, పంచాయితీ రాజ్ ఇఇ కె. శ్రీను, ఇన్ చార్జి డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. సురేష్, ఐసిడిఎస్, హౌసింగ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గిరిజన,గిరిజనేతరుల మధ్య భూ వివాదం : ఉద్రిక్తత





**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్:** గిరిజనులకు గిరిజనేతరులకు మధ్య నెలకొన్న భూమి వివాదం ఉద్రిక్తత పరిస్థితికి దారితీసింది. భూమి తమకే చెందుతుందని అన్ని రికార్డులు, ఆధారాలు ఉన్నాయని గిరిజనేతరులు చెప్పినా వినకుండా సిపిఎం పార్టీకి చెందిన పలువురు ఆభూమిలో పాకలు వేశారు. ఈ విషయమై గిరిజ నేతరులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ భూమి విషయమై ఇరు వర్గాలకు మధ్య వివాదం నెలకొంది. వివాదాస్పద భూమిలో వేసిన పాకలను గురువారం జెసిబి తో తీసివేశారు. సిపిఎంపార్టీ మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ ఆధ్వర్యంలో పలువురు గిరిజనులు రోడ్డుపై బైఠాయించారు. రాకపోకలకు ఆటంకం ఏర్పడుతుందని రోడ్డుపై లేచిపోవాలని పోలీసులు ఎంతచెప్పినా వినిపించుకోకపోవడంతో తెల్లం రామకృష్ణని పోలీసులు వాహనంపై ఎక్కించి పోలీస్ స్టేషన్ కి తరలించారు. అనంతరం గ్రామానికి చెందిన పలువురు గిరిజనేతరులు బుట్టాయిగూడెం బస్టాండ్ వద్ద ధర్నా నిర్వహించారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తెలం రామకృష్ణపై రౌడీ షీట్ ఓపెన్ చేయాలని అతని ఆగడాలను అరికట్టాలని గిరిజనేతరులపై దౌర్జన్యాలు ఆపేలా చేయాలని నినాదాలు చేశారు. అనంతరం గ్రామానికి చెందిన గిరిజనేతర రైతుకరాటం సునీల్ మాట్లాడుతూ బుట్టాయి గూడెంలోని పుష్పలత పేరుతో 550 /1 సర్వే నెంబరులో 5 ఎకరాల 50 సెంట్లు భూమి ఉన్నట్లు తెలిపారు. ఈ భూమికి సంబంధించి అన్ని రకాల రికార్డులు ఉన్నాయని అయినప్పటికీ భూమిలోకి అక్రమంగా ప్రవేశిస్తున్నారని తమపై దౌర్జన్యానికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో గిరిజనేతరులు ఇల్లు కట్టుకోవాలన్న బ్యారన్ లు కట్టుకోవాలన్నా భయపడవలసి వస్తుందని అతనికి డబ్బులు ఇస్తే మాట్లాడదని ఇవ్వకపోతే కట్టుకునే వాటికి అడ్డుపడుతుంటడని ఆరోపించారు. అతను జీలుగుమిల్లి మండలం నుండి బుట్టాయిగూడెం వచ్చిన తర్వాత గిరిజనులకు గిరిజనేతరులకు మధ్య వివాదాలు సృష్టిస్తున్నారని సునీల్ ఆవేదన వ్యక్తం చేశారు.

అనంతరం గిరిజన సంఘం నాయకులు తెల్లం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులు గిరిజనేతరులు అన్నదమ్ముల వలె కలిసి ఉంటున్నామని భూమి వివాదాల సృష్టించి మాలో మాకు గొడవలు పెడితే మేము గిరిజనులమే కాబట్టి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కరాటం కృష్ణమూర్తి కరాటం రాంబాబు దాతృత్వం కలిగిన వారని వారి భూములను ప్రభుత్వ కార్యాలయాలకు ఉచితంగా అందజేశారని ఆయన గుర్తు చేశారు. జీలుగుమిల్లి మండలంలో ఆయుధ కర్మాగారం ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయుధ కర్మాగారం నిర్మిస్తే అక్కడ ఉన్న గిరిజన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని అది రాకుండా అక్కడ కూడా అడ్డుకున్నారని ఆయన తెలిపారు. ఇటువంటివి మానుకోకపోతే గిరిజనులమైన మేము తిరగబడతామని హెచ్చరించారు.ఈ ధర్నా కార్యక్రమంలో కరాటం నాగరాజు,జనసేన పార్టీ మండల సహాయ కార్యదర్శి వెంకటేష్, నాయకులు గోపి, కైగాల సూరిబాబు పలువురు రైతులు ఉన్నారు.

# బోధ వ్యాధి గ్రస్తులను నిర్లక్ష్యం చేయరాదు : డా. ప్రతాప్ కుమార్



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో భగ్గేశ్వరం గ్రామంలో ప్రపంచ నిర్లక్ష్యం చేయబడిన బోధ వ్యాధిపై లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అద్దాల ప్రతాప్ కుమార్ ఆధ్వర్యంలో బోధవ్యాధిగ్రస్తులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.

డాక్టర్ ప్రతాప్ కుమార్ వ్యాధిగ్రస్తులను పరీక్షలు జరిపి వారికి తగుసలహాలు సూచనలు ఇచ్చారు. ఫైలేరియా యూనిట్ ఇంచార్జ్ సబ్ యూనిట్ అధికారి వై .బాలచంద్రుడు మాట్లాడుతూ ఫైలేరియా వ్యాధి క్యూలెక్స్ ద్వారా వస్తుందని. దోమ కుట్టిన తర్వాత చంకల్లోనూ. గజ్జల్లోనూ బిల్లలు కడతాయని. చలి జ్వరం వస్తుందని. వెంటనే పరీక్ష చేయించుకునీ డిఇసి మాత్రల ద్వారా చికిత్స పొందాలని. తద్వారా అంగ వైకల్యం నుండి రక్షింపబడతారని తెలిపారు. ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు వ్యాధిగ్రస్తులకు కాళ్లు వాపులు వచ్చి పుండ్లుపడి ఇబ్బంది పడుతున్న వారికి శుభ్రం చేసుకొనుటకు కిట్లు ఇవ్వడం జరుగుతుందని తెలియజేసి. కాళ్లు ఎలా శుభ్రం చేసుకోవాలో చేసి చూపించి. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సత్తిరాజు. ఏఎన్ఎం భారతి. ఆశా కార్యకర్తలు సిహెచ్. లక్ష్మి. కె. బేబీ తదితరులు పాల్గొన్నారు,

# పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

– సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య



**ఏలూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల వాగ్దానం మేరకు పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణాలు, గ్రామీణ ప్రాంతాలలో అర్హులైన పేదలందరకు ఇళ్ల స్థలాల అర్జీలు పూర్తిచేసి స్థానిక చేపల తూము సెంటర్ వార్డు సచివాలయం నందు వార్డు కార్యదర్శికి అందజేయడం జరిగింది. అనంతరం మన్నవ కృష్ణ చైతన్య మీడియాతో మాట్లాడుతూ ఇళ్ల స్థలాల అర్జీ కార్యక్రమం ఫిబ్రవరి 9 నాటికి పూర్తి చేసుకుని 10వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అర్జీల సమర్పణ కార్యక్రమం జరుగుతుందన్నారు.గతంలో సెంటు తీసుకున్న ఇళ్ల స్థలాలను రెండు సెంట్లుగా పెంచాలని,కొత్తగా వచ్చిన అర్జీలను ఆన్ లైన్ చేయాలని,పేదలందరికీ ఇళ్ళు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 10వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే కార్యక్రమం లో ఇళ్ల స్థలాల లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కారం దారయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు పుప్పాల కన్నబాబు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వరక శ్యామల, మన్నవ యామిని, ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాసరావు, కె.రోజా, బి.లక్ష్మి, ఏ.మల్లీశ్వరి, శ్రావణి,ఉమా గౌరీ,కె.చంద్రకుమారి, ఎం.కోటేశ్వరి, బి.ప్రసన్న రాణి, కె.దేవి,వి. స్వప్న కుమారి తదితరులు పాల్గొన్నారు.

## దేశ సమైక్యత,సమగ్రతల కోసం కృషి చేయాలి



**ఏలూరు,మేజర్‌న్యూస్:** కోటదిబ్బ సర్వీస్ రిజర్వాయర్ ఒకటి విశ్రాంతి ఉద్యోగుల కార్యాలయం (ఏఐటియుసి) వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వాటర్ సప్లై అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గురువారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని ఏఐటియుసి అనుబంధ ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మహాత్మా గాంధీ విగ్రహానికి డిఈఈ రజాక్ పూలదండ వేసి నివాళు లర్పించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఏఈఈ సాయి పూల దండ వేసి జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా యూనియన్ కోశాధికారి బి నారాయణరావు, సహాయ కార్యదర్శి ఎస్ఎంవి సుబ్బారావు,యూనియన్ నాయకులు మధ్యాహ్నపు దుర్గారావు మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆశయాలకు అనుగుణంగా మత సామరస్యం కోసం, దేశ సమైక్యత, సమగ్రతల కోసం,లౌకిక వ్యవస్థ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్యాప్ ఇన్స్పెక్టర్ హరినాథ్ బాబు,బొంతు దుర్గారావు,షేక్ అక్బర్ బాషా,పి దుర్గారావు, ఎం ఆదినారాయణరావు, ఎమ్.ఎస్.బాజీ,టీ రామారావు తదితరులు గాంధీ విగ్రహం వద్ద పుష్పాలుంచి నివాళులర్పించారు.

## గాంధీ వర్ధంతి సందర్భంగా వైఎన్ కళాశాలలో ర్యాలీ



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** గాంధీ వర్ధంతి సందర్భంగా వైఎన్ కళాశాలలో ర్యాలీ నిర్వహించారు. కళాశాల కార్యదర్శి డాక్టర్ చిన్నమిల్లి సత్యనారాయణ రావు జండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంకోసం గాంధీజీ చేసిన సేవలను మరువరాదన్నారు.ఈ కార్యక్రమంలో పోలిశెట్టి రఘు రామారావు,ప్రిన్సిపాల్ చింతపల్లి కనకరావు,పిజి డైరెక్టర్ చంతారావు,చినమిల్లి శ్రీనివాస్, గంధం శ్రీరామకృష్ణ, ఆర్ వి సుబ్బారావు, యాకోబు ఇతర పాలకవర్గ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు మూడు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలి



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** గ్రామాలలో ఇండ్ల స్థలాలు లేని పేదలకు మూడు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు రూపాయలు ఇవ్వాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ద్వారకాతిరుమల మండల సమితి ఆధ్వర్యంలో పేద ప్రజల దరఖాస్తులు పెట్టిస్తున్నట్లు సిపిఐ ద్వారకాతిరుమల మండల కార్యదర్శి గోలిమే బాలయేసు తెలిపారు. గురువారం ద్వారకా తిరుమల మండలం తిమ్మాపురం గ్రామంలో సిపిఐ ఆధ్వర్యంలో ఇండ్ల స్థలాల దరఖాస్తుల పెట్టించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన దళిత డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కళింగ లక్ష్మణరావు మాట్లాడుతూ డప్పు కళాకారులకు, కళాకారుల పెన్షన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ తిమ్మాపురం గ్రామ కార్యదర్శి యడ్లపల్లి రమేష్, పెండ్లి భూషణం,తవిటి కూటి వెంకటేశ్వర రావు,కొప్పుల రామకృష్ణ, ఉండి దుర్గారావు, ఉండి మార్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ విధి నిర్వహణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అవసరం

**– జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్**




పెదవేగి,మేజర్‌న్యూస్ : పోలీస్ విధి నిర్వహణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి అనే అంశం, స్టేషన్ రైటర్ విధులు పై ఈనెల 28వ తేదీ నుండి 30వ తేదీ వరకు పెదవేగి డిటిసి నందు జిల్లాలో పనిచేస్తున్న 36 మంది స్టేషన్ రైటర్లకు మూడు రోజులు పాటు ట్రైనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం ఏలూరు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ పెదవేగి జిల్లా శిక్షణ కేంద్రంలో ముఖ్య అతిథిగా హాజరయ్యి ట్రైనింగ్ నిర్వహిస్తున్న సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్‌కు వచ్చే బాధితులతో ముందుగా రిసెప్షన్ సెంటర్లో వారితో మర్యాదగా మాటలాడి వారి పిటిషన్ గురించి అడిగి తెలుసుకుని అధికారులకు తెలియచేసి వెంటనే చర్యలు తీసుకునేదైతే కేసులు నమోదు చేయించాలని లేదా కొత్తగా చట్టం ద్వారా మనకి విచారణ సమయానికి 15 రోజులు గడువు ఉన్నందున వారి వారి సమస్యపై తగిన చర్యలు తీసుకుంటామని వారికి భరోసా కల్పిస్తే ప్రజలలో పోలీస్ సిబ్బంది పట్ల నమ్మకం కలుగుతుందన్నారు. రైటర్ల విధి,విధానాలు,మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తీసుకోవాల్సిన అంశాలపై అవగాహన కల్పించారు. కేసుల విచారణలో సీసీ టీవీల ప్రాధాన్యత, వాటి వినియోగం, ప్రజలకు సిబ్బంది ప్రజలకు అవగాహనను కల్పించాలని, ఫిర్యాదిదారులతో మెసులుకునే విదానం పైనే రైటర్ లు సమర్థత ఆధారపడి ఉందని ఆయన తెలిపారు. ఈ ట్రైనింగ్ లో సిబ్బంది నేర్చుకున్న అంశాలలో గురించి వారిని అడిగి సిబ్బంది అనుభవాలను గురించి తెలుసుకొని సిబ్బందికి జిల్లా ఎస్పీ కె ప్రతాప్ కిషోర్ తగిన సూచనలు సలహాలు,ఆదేశాలు జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్య చంద్రరావు మాట్లాడుతూ స్టేషన్లో రైటర్ల పాత్ర ఎంతో కీలకమన్నారు. రైటర్లకి ఆధునిక విదానాల పై శిక్షణ ఇవ్వడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన రీతిలో విధులు నిర్వర్తించే అవకాశం ఉంటుందని ఆయన చెప్పారు. జిల్లాలో మెత్తం 36 మందికి మూడురోజుల పాటు విధినిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నామని ఆయన ఎస్పీకి వివరించారు. ఈ ట్రైనింగ్ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ఎస్పి ప్రశంసా పత్రాలను జిల్లా ఎస్పీ అంద చేశారు. ఈ కార్యక్రమంలో డీ.టీ.సీ డిఎస్పీ ప్రసాద్,సీఐ రామారావు ,పెదవేగి ఎస్ఐ రామ కృష్ణ, డి.టి.సి ఎస్ఐలు శానం శ్రీనివాసరావు, విజయ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# బైక్, ఆటో మెకానిక్‌ల అవగాహన సదస్సు



**– రోడ్లమీద బైక్,ఆటో రిపేర్లు చేయవద్దు : సిఐ,ఎస్ఐలు**

కైకలూరు,మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ డిఎస్పీ శ్రావణ్ కుమార్ ఆదేశాలపై కైకలూరు టౌన్‌లో దొంగతనాలు, ట్రాఫిక్, సైబర్ నేరాలు,సిసి కెమెరాల గురించి ముఖ్య ఉద్దేశంతో టౌన్ సిఐ పి కృష్ణ,టౌన్ ఎస్ఐలు డి.వెంకట్ కుమార్,ఆర్ శ్రీను పోలీస్ స్టేషన్ నందు టౌన్ పరిధిలో ఉన్న బైక్, ఆటో మెకానిక్ షాప్ యజమానులు, మెకానిక్‌లతో సమావేశం నిర్వహించారు. నేర నిరోధంలో సి.సి.టి.వి ఉపయోగాల గురించి వివరించి, బైక్,ఆటో మెకానిక్ షాపుల్లోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా టౌన్ నందు పైలట్ ప్రాజెక్టు వర్క్ గా కైకలూరు టౌన్ పోలీస్ టౌన్ అంతా కూడా సీసీ కెమెరాలు ఏర్పాటుకు బైక్ అండ్ ఆటో మెకానిక్ షాప్ యజమానుల సహాయ సహకారాలు అందించాలని కోరారు.మెకానిక్ షాపులు వారు తమ దగ్గరకు వచ్చే వాహనాలను రోడ్డుపై నిలిపి ఉంచడం వల్ల టౌన్‌లో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుంది. రోడ్లు ఇరుకుగా ఉన్నందున రిపేర్‌కి వచ్చే బైక్లు,ఆటోలు రోడ్డు మీద నిలపకుండా రిపేరు చేయాలని అదేవిధంగా ట్రాఫిక్‌కి ఎలాంటి అంతరాయం కలిగించకుండా చూడాలని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరానికి గురి అయ్యితే 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ పరిధిలో ఉన్న 54 బైక్ అండ్ ఆటో మెకానిక్ షాప్ యజమానులు, మెకానిక్‌లు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# మెరుగైన విద్యా ఫలితాలే లక్ష్యంగా పాఠశాలల పునర్వ్యవస్థీకరణ

**– జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

పెనుగొండ, మేజర్ న్యూస్: మెరుగైన విద్యా ఫలితాలే లక్ష్యంగా పాఠశాలల పునర్వ్యవస్థీకరణ చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.గురువారం పెనుగొండ శ్రీ నగరేశ్వర, మహిషాసురమర్ధని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం విశ్రాంతి మండపం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి డిఇఓ, ఆచంట నియోజకవర్గం మండల విద్యాశాఖ అధికారులతో సమావేశమై పోడూరు,పెనుమంట్ర, ఆచంట,పెనుగొండ మండలాల పరిధిలోని పాఠశాలల పునర్వ్య వస్థీకరణపై పిపిటి ద్వారా సమీక్షించారు. ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పాఠశాలల పునర్వ్యవస్థీకరణ ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా కృషి చేయడం జరుగుతుం దన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన అందించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.విద్యార్థులలో సామాజిక అంతరాలు తొలగించడం, ప్రతి గ్రామ పంచాయతీకి ఒక పాఠశాల ఉండేలా మిళితం చేసే ప్రక్రియకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. విద్యార్థులలో డ్రాప్ అవుట్స్ పూర్తిగా అరికట్టడానికి ఈ నూతన విధానం ఎంతో ఉపయుక్తమన్నారు. పదో తరగతి పూర్తయిన విద్యార్థుల డ్రాప్ అవుట్స్ ని గుర్తించి, కళాశాలల్లో



చేర్పించేలా తల్లిదండ్రులను చైతన్య పరచాలన్నారు. గతంలో 6 కేటగిరిలగా విభజించి పాఠశాల విద్యావిధానం కొనసాగిందని, ప్రస్తుతం ఐదు కేటగిరీలుగా విభజించి ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా పాఠశాలల పునర్వ్యవస్థీకరణ ఉంటుందన్నారు. ఈసమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ ,పెనుమంట్ర, ఆచంట, పోడూరు, పెనుగొండ ఎంఈఓలు వై.లక్ష్మీనారాయణ, వి.నాగేశ్వరరావు, ఏ.ఉషారాణి, పి.రాజేంద్ర ప్రసాద్, జివిఎస్ విజయ కుమార్, జివి సూర్యనారాయణ, డి.సుధాకర్ రావు, పి.రామకృష్ణ, ఆయా మండలాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మ గాంధీకి నివాళులు



ఏలూరు,మేజర్‌న్యూస్: సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛా,స్వాతంత్ర్యాలు అందించిన జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని ఏలూరు శాంతినగర్‌లోని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కార్యాలయంలో గురువారం నిర్వహించారు.తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యాలయం సిబ్బంది మహాత్మా గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసినివాళులు అర్పించారు. బ్రిటిష్ పాలకుల కబంద హస్తాల నుంచి భారతదేశానికి విముక్తి కల్పించిన మహోన్న తమైన వ్యక్తి మహాత్మా గాంధీ అని వక్తలు కొనియాడారు. మహాత్ముని అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయ స్ఫూర్తిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నందిగం సీతారాం తిలక్ (బాబి),కాట్రు బాలకృష్ణ (బాలు), వీర్ల ప్రతాప్, జిల్లా పరిషత్ విశ్రాంత సీఈఓ సిహెచ్ కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ థామస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీకి ఘన నివాళులు



చింతలపూడి,మేజర్ న్యూస్: జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా రాజీవ్ థామస్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానికపాతబస్టాండ్ వద్దగల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసిటిడిపినేత డా.మారుముడి థామస్ నివాళులు అర్పిం చారు.ఈ సందర్భంగా థామస్ మాట్లాడుతూ భారత దేశంను ఆంగ్లేయుల పాలన నుండి విముక్తి కల్పించిన సమర యోధులలో గాంధీ అగ్ర గణ్యుడని, సత్యం,అహింస గాంధీ సిద్ధాంతాలు అని,ఉప్పు సత్యాగ్రహం లాంటి ఉద్యమాలకు ఆద్యుడని,గాంధీ లాంటి శాంతియుత పోరాట యోధుడిని కల్గి ఉండటం భారత దేశం గర్వించదగ్గ విషయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆచారి, పూర్ణ, మోజెస్, మోహన్, ఇశ్రాయేలు, ఇమ్మాన్యుయేలు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్లు నిలుపుదల చేయకపోతే చర్యలు : కమిషనర్ అంజయ్య



నరసాపురం,మేజర్‌న్యూస్: మున్సిపల్ కమీషనర్ యం.అంజయ్య గురువారం సిబ్బందితో కలిసి ప్లాస్టిక్ కవర్లు విక్రయించే షాపులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్ల వాడకానికి స్వస్తి పలకాలని లేనిపక్షంలో మున్సిపల్ చట్టప్రకారం కేసులు నమోదు చేస్తామని అన్నారు. కాలుష్య నివారణకు వ్యాపారుల సహకరించాలని, ప్లాస్టిక్ స్థానంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు.

పట్టణంలోని పలు వ్యాపార దుకాణాలను స్వయంగా కమిషనర్ తమ సిబ్బందితో కలిసి వెళ్లి తనిఖీ చేయించారు.ఈతనిఖీలో పలుదుకాణాల్లో ఉన్న ప్లాస్టిక్ కవర్లను సీజ్ చేశారు.ప్లాస్టిక్ వాడడంవల్ల జరిగే అనర్ధాలను వ్యాపారులకు వివరించారు. ఈకార్యక్రమంలో సానిటరి ఇంస్పెక్టర్ వేంద్ర ప్రసాద్‌పాత్రుడు కిషోర్ నరేష్ సచివాలయ సిబంది పాల్గొన్నారు.

# చిన్న ఆంజనేయ స్వామి గుడి వద్ద అన్నదాన వితరణ

**– కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్,వలవల బాబ్జి**



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** శేషమహల్ రోడ్ చిన్న ఆంజనేయస్వామి గుడి వద్ద అన్నదాన వితరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, టిడిపి ఇంచార్జ్ వలవల బాబ్జి పాల్గొన్నారు. అనంతరం తాడేపల్లిగూడెం సుబ్బారావు పేట చిన్న ఆంజనేయ స్వామి ఆలయాన్ని మూడు కోట్ల వ్యయంతో పంచముఖి ఆంజనేయస్వామి ఆలయంగా ఐదు రోడ్లకు అభిముఖంగా నిర్మించేందుకు నిర్వాహకులు తమ నిర్ణయాన్ని ప్రకటించారు. న్యాయవాది బండారు మనోహర్, అడపా పానకాలు ,అడప గిరి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో చిన్న ఆంజనేయ స్వామి గుడి వద్ద అన్నదాన ప్రారంభించారు. ఈ ఆలయ నిర్మాణానికి అమెరికాలో స్థిరపడిన ఆర్యవైశ్యుడు కడించర్ల గోపాలరావు లక్ష రూపాయల విరాళాన్ని గతంలో ప్రకటించారు. 300 గజాల ఈ స్థలాన్ని ఆలయ నిర్మాణానికి బండారు మనోహర్ ప్రకటించారు.

దీంతో శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ లక్ష రూపాయలు వలవల బాబ్జి మరో లక్ష రూపాయలు విరాళాన్ని ప్రకటించారు. కొంతమంది దాతలు కూడా ముందుకు వచ్చి విరాళాలు ప్రకటించారు. కామన్ గుడ్ ఫండ్ నిధులు తీసుకువచ్చి కోటి రూపాయలతో పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయాన్ని నిర్మిద్దామని ఎమ్మెల్యే బొలిశెట్టి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తాడేపల్లిగూడెం మండల ప్రెసిడెంట్ అడపా ప్రసాద్, అడబాల నారాయణమూర్తి, పాలూరి వెంకటేశ్వరరావు, పిడుగు రామ్మోహన్ బ్రదర్స్, యడ్లపల్లి శ్రీరామ్, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు పట్నాల రాంపండు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెద్ద తాడేపల్లి సర్పంచి పోతుల అన్నవరం, గంధం సతీష్, దంగేటి ముఖర్జీ, ఎరుబండి సతీష్, సిటీ కేబుల్ మేనేజర్ రమేష్, రామగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి బలోపేతం అయ్యేందుకు జిల్లా అధ్యక్షులు కృషి



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్ ఆధ్వర్యంలో పార్టీ మరింత బలపడనున్నట్లు భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్ పేర్కొన్నారు. చౌటపల్లి విక్రమ్ కిషోర్ రెండవసారి జిల్లా అధ్యక్షులుగా నియమింపబడడంతోవారిని రాష్ట్ర ప్రధానకార్యదర్శిగారపాటి సీతా రామాంజనేయులుని వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూలగుచ్ఛం అందించి అయోధ్య బాల రాముని చిత్ర పటముతో శాలువాతో సత్కరించినట్లు తెలిపారు. నూతన జిల్లా అధ్యక్షులు ప్రధానకార్యదర్శులతో బిజెపిపార్టీ రానున్న రోజుల్లో మరింత బలపడనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జీలుగుమల్లి మండల అధికార ప్రతినిధి కొండపల్లి ప్రసాద్, మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు, కార్యదర్శి పులగం సుబ్బారెడ్డి, కోటిరెడ్డి, కె సాయి, కె. రాము,గద్దం రామకృష్ణపి. దుర్గారావు, వెలేరుపాడు బీజేపీ పార్టీ నూతన మండలఅధ్యక్షులు ఓలేటి.బాలకృష్ణ,ప్రధాన కార్యదర్శి సారె.బాబ్జి, కుకునూరు మండల బీజేపీ పార్టీ కోశాధికారి వాడపల్లి. లక్ష్మాచార్యులు, బీజేపీ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధికి శిక్షణ : కలవుకొలను




**నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్ :** మహిళలు ఆర్థిక అభివృద్ధి కోసం కేంద్ర హస్త కళల శాఖ ఆధ్వర్యంలో శిక్షణలు ఇస్తున్నట్లు ఐఎల్‌టిసి కన్వీనర్ కలవుకొలను నాగ తులసి రావు అన్నారు. గురువారం మండలంలోని రుస్తుం బాధలో ఐఎల్‌టిసిలో మహిళలకు 6 రోజులు శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. బిజిబిఎస్ ఉమెన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ మధు షాలిని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ శిక్షణ తీసుకుంటున్న మహిళలు స్వయంకృషితో అభిరుచి చెందాలనదే శిక్షణ ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో హస్తకళలు, జౌళి మంత్రిత్వ శాఖ ఏడి అ పర్ణ లక్ష్మి, ఈపిసిహెచ్ సబ్ కమిటీ మెంబర్ అడ్డగళ్ల బాబా,రాజీవ్ చంద్ర,ఐఎల్‌టిసి అసిస్టెంట్ మేనేజర్ చినిమిల్లి దివాకర్ లేసు అల్లిక మహిళలు పాల్గొన్నారు.

# ఏలూరులో రోడ్లు, డ్రైన్ల అభివృద్ధికి రూ.15 కోట్ల వ్యయం

**– ఎమ్మెల్యే బడేటి రాధా కృష్ణ (చంటి)**




**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు నియోజకవర్గాభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించి, రోడ్లు, డ్రైన్ల అభివృద్ధికి 15 కోట్ల రూపాయల భారీ నిధులు ఖర్చుచేస్తున్నట్లు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. స్థానిక 1టౌన్‌లోని బిర్లా భవన్ సెంటర్ నుండి గడియార స్థంభం కూడలి వరకూ 65లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న రహదారి నిర్మాణ పనులను ఎమ్మెల్యే బడేటి చంటి, నగర మేయర్ షేక్ నూర్జహాన్‌లు పరిశీలించారు. పూర్తిస్థాయి నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ రహదారినిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ,కాంట్రాక్టర్‌ను ఎమ్మెల్యే ఆదేశించారు. ఇదేక్రమంలో ఎక్కడా ప్రజలు, వాహనదారులు ఇబ్బంది పడకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులకు ప్రత్యేకంగా సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురై ప్రమాదకారకంగా తయారై అధ్వాన్నస్థితిలో ఉన్న రహదారుల అభివృద్ధి విషయంలో తొలినుండి కూటమి ప్రభుత్వానిది ఒకటే స్వరమని అన్నారు. 15 కోట్ల రూపాయల భారీ నిధులతో నియోజకవర్గంలోని రోడ్లు,డ్రైన్ల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించినట్లు స్పష్టం చేశారు. బిర్లా భవన్ సెంటర్ నుండి నిర్మిస్తున్న ఈ రహదారి నిర్మాణాన్ని రెండురోజుల్లో పూర్తిచేయాలని కాంట్రాక్టర్ రవిచంద్రకు ఎమ్మెల్యే బడేటి చంటి సూచించారు. నగర మేయర్ షేక్ నూర్జహాన్ మాట్లాడుతూ ప్రజలకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను శరవేగంగా అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఎంఈ సురేంద్రబాబు,డిఈ రజాక్, ఏఈ సాయి,కో–ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఎస్సెమ్మార్ పెదబాబు, కార్పొరేటర్లు వంకదారు ప్రవీణ్, సబ్బన శ్రీనివాసరావు,కర్రి శ్రీనివాసరావు, దేవరకొండ శ్రీనివాసరావు,మాజీ కార్పొరేటర్ మారం అను,లింగిశెట్టి శశికుమార్, తవ్వా అరుణ కుమారి, ఒబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నేత గాది రాంబాబు కుటుంబానికి గారపాటి చౌదరి పరామర్శ



**ఏలూరు,మేజర్ న్యూస్:** బిజెపి ఏలూరు అసెంబ్లీ కన్వీనర్ గాది రాంబాబు సతీమణి శ్రీదేవి ఇటీవలే మరణించగా ఏలూరులోని వారి నివాసానికి గురువారం బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి వెళ్లి శ్రీదేవి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. గాది రాంబాబు కుటుంబ సభ్యులను గారపాటి చౌదరి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు విక్రమ్ కిషోర్, దెందులూరు నియోజకవర్గం కన్వీనర్ గుమ్మడి చైతన్య,జిల్లా ప్రధాన కార్యదర్శి నడపన దాన భాస్కర్ పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 7 గురు బెల్ట్ షాపుల ముద్దాయిలకు బైండోవర్



**పాలకొల్లు,మేజర్ న్యూస్ :** ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఆచంట మండలానికి చెందిన పాత బెల్ట్ షాపుల కేసులలో పట్టుబడిన కె.శ్రీనివాస్,కె.మోసెన్ రావు,పి భగత్ సింగ్,టి ప్రసన్న కుమార్,యు. శ్రీనివాస్, జి బాలాజీ,పి వెంకటేశ్వర రావు అను 7 గురు పాత ముద్దాయిలను ఆచంట తహసిల్దార్ ముందు ముందస్తు గా నేర నివారణకు గాను సంవత్సరం కాలంనకు బైండోవర్ చేసినట్లు పాలకొల్లు ప్రొహిబిషన్ ,ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్ తెలిపారు.

## సీతారాంపురంలో న్యాయ విజ్ఞాన సదస్సు



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్:** మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని సీతారాంపురం గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రం నందు స్త్రీ శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్ విజయ లక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన న్యాయ అవగాహన కార్యక్రమానికి ప్యానల్ లాయర్స్ పద్మజ, చాముండేశ్వరి, శిరీష లు హాజరై, గర్భస్థ శిశు లింగ నిర్ధారణ ను నివారించడానికి చట్టపరంగా తీసుకొచ్చిన ప్రీ కన్సెప్షన్ ప్రీ నటల్ డయాగ్నొస్టిక్ టెక్నిక్స్ యాక్ట్ గురించి వివరించారు వినియోగదారుల రక్షణ చట్టం,చదువు మానేసి వీధుల్లో, హొటళ్లలో, చిన్న దుకాణాలలో పనిచేస్తున్న పిల్లలను గుర్తించి వారికి ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్య , సంక్షేమ పథకాలు వివరించాలని, అనాధలు ఎవరైనా కనబడితే వారిని జిల్లాలో ఉన్న శిశు గృహకి పంపాలని లేదా టోల్ ఫ్రీ నంబర్ 1098, 112, దగ్గరలో ఉన్న న్యాయ సేవాధికార సంస్థకు గాని తెలపాల న్నారు. శుక్రవారం అంతర్జాతీయ వీధి బాలల దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. 14 సం.రాలలోపు పిల్లలందరూ ఉచిత విద్యకు అర్హులనియు, 1961లో వరకట్న వ్యతిరేక చట్టం వచ్చినప్పటికీ చాలా మంది మహిళలు వరకట్న వేధింపులకు గురవుతూనే ఉంటూ, ప్రాణాలను కోల్పోతున్నారన్నారు. వరకట్నం అనేది సాంఘిక దురాచారం. చట్టపరంగా ఎన్ని శిక్షలు ఉన్నప్పటికీ, వరకట్న వేధింపులకు గురవుతూనే ఉన్నారు. నేటి రోజుల్లో ఈ చట్టాన్ని చాలా వరకు దుర్వినియోగం చేస్తున్నారని, ముఖ్యంగా గ్రామ స్థాయి నుండి మళ్లీ ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ను పునరుద్ధరిస్తే, కొంత వరకు వరకట్నం వ్యతిరేకత సాధ్యం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# పుప్పాల మోహన సీతారామయ్య సేవలు అభినందనీయం





**– టిడిపి జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు**

**భీమడోలు,మేజర్‌న్యూస్:** పూళ్ళ గ్రామాభివృద్ధికి పుప్పాల మోహన సీతారామయ్య చేసిన కృషి అభినందనీయమని టిడిపి ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గం అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు అన్నారు. పూళ్ళ,పరిసర ప్రాంతాల అభివృద్ధికి విశేష కృషి చేసిన పుప్పాల మోహన సీతారామయ్య జ్ఞాపకార్థం గ్రామ పంచాయతీలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసి 32 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో ఆయన జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు శ్రీనివాస్ ,హరీష్ ఆధ్వర్యంలో పూళ్ళలో గురువారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గన్ని వీరాంజనేయులు పాల్గొన్నారు. ఆయనతోపాటు , ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు సోదరుడు భీమరాజు ఇతర ప్రముఖులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి సత్కరించారు. ఇదేవిధంగా ఇదే గ్రామ పంచాయతీ పరిధిలోని సాయన్నపాలెం వద్ద ఏర్పాటు చేసిన పుప్పాల మోహన సీతారామయ్య విగ్రహానికి పూలమాలలు వేశారు. రెండు చోట్ల నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాల్లో 300 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ డి.సుజాత,మాజీ ఎం.పి.పి. సిరిబత్తిన కొండబాబు పాల్గొన్నారు.

## అక్రమార్కులకు అడ్డుకట్ట వేసిన తహశీల్దారు



**కైకలూరు,మేజర్‌న్యూస్ :** స్థానిక మండల పరిధిలోని రామవరం గ్రామంలో గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో ఇందిరమ్మ కాలనీ పేరుతో అర్హులైన పేదలకు ఇళ్లు నిర్మాణం నిమిత్తం రీ సర్వే నెంబర్ 29–4ఎలో 0.99సెంట్లు లేఅవుట్‌లో 32 ఫ్లాట్‌లు లబ్దిదారులకు కేటాయించగా కొంతమంది లబ్దిదారుల ఇళ్ళ స్థలాలు ఖాళీగా ఉండడంతో ఆ స్థలం నాది అంటే నాది అంటూ సదరు స్థలాలను గ్రామ నాయకుల అండదండలతో అమ్మకాలు సాగిస్తున్నారు. సదరు ఇందిరమ్మ కాలనీలో అనుమతుల కు విరుద్ధంగా బిల్డింగ్ కన్స్ట్రక్షన్ జరుగుతున్న విషయం గమనించిన గ్రామస్తులు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన కైకలూరు తహశీల్దారు ఆ సైట్‌లో అసలు లబ్దిదారులు ఎవరో తేలే వరకు ఎటువంటి కట్టడాలు చేపట్టరాదు అని బోర్డు పెట్టి,అక్రమ కట్టడాలకు అడ్డు కట్ట వేశారు. ఈ విషయం తెలిసిన గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

## పేదల గుడిసెలు కూల్చివేసి, సిపిఎం నేతలను అరెస్ట్ చేయడం దుర్మార్గం

**ఏలూరు,మేజర్ న్యూస్:** బుట్టాయిగూడెంలో పేదలు వేసుకున్న గుడిసెలను కూల్చివేయడం, అడ్డుకునేందుకు వచ్చిన సిపిఎం బుట్టాయిగూడెం మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ,ఇండ్ల స్థలాల పోరాట నాయకులు కుంజా సత్యనారాయణ ను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ రవి అన్నారు. ఈ సందర్భంగా పోలీస్, రెవెన్యూ అధికారులు వివరించిన తీరును ఆయన తీవ్రంగా ఖండించారు. బుట్టాయిగూడెం లోని పుంత పోరంబోకు భూమిలో ఆదివాసీ గిరిజనులు ఇండ్ల స్థలాల కోసం గత కొంతకాలంగా పోరాటాలు చేసి వేసుకున్న గుడిసెలను గిరిజనేతరులు జేసీబీ సహాయంతో కూల్చివేయడం దుర్మార్గమని, దానికి రెవెన్యూ, పోలీస్ అధికారులు సహకరించడం అన్యాయమని అన్నారు.

గురువారం ఉదయం 11 గంటల సమయంలో బుట్టాయగూడెం గ్రామానికి చెందిన కరాటం సునీల్, అతని సోదరుడు,మరికొంత మందిని వెంటవేసుకొని వచ్చి పుంత పోరంబోకు భూమిలో ఆదివాసీ గిరిజనులు వేసుకున్న గుడిసెలను జేసీబీతో కూల్చివేయడం దుర్మార్గమన్నారు. ఈ విషయం తెలుసుకున్న పేదలు నేతలు అక్కడకు వెళ్లి కూల్చివేతను అడ్డుకున్నారని తెలిపారు. కూల్చివేతపై రెవెన్యూ అధికారులు వివరణ ఇవ్వాలని పేదలు రహదారిపై రాస్తారోకో నిర్వహించారని తెలిపారు. రాస్తారోకో చేస్తున్న ప్రాంతానికి వచ్చిన పోలీసులు కూల్చివేతకు కారణం అయిన వారిపై చర్యలు తీసుకోకుండా రెవిన్యూ అధికారులు, ఎస్ ఐ, పోలీస్ సిబ్బందితో కలసి నిరసన కారులపై విరుచుకు పడడం, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ, ఇళ్ల స్థలాలు నాయకులు కుంజా సత్యనారాయణ లను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడం అన్యాయమని అన్నారు.

ఈ వ్యవహారంలో గిరిజనేతర భూస్వాములకు కొమ్ము కాసిన రెవిన్యూ, పోలీస్ అధికారులపై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని, అరెస్ట్ చేసిన సిపిఎం నాయకులు వెంటనే బేషరతుగా విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# అమరవీరుల త్యాగఫలంతో దేశానికి స్వాతంత్ర్యం

**– ఉపాధ్యాయులు వేదుల జనార్దన్ రావు వెల్లడి**



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** ఎందరో అమరవీరుల త్యాగాలు ఫలితంగా దేశానికి స్వాతంత్రం వచ్చిందని దేశ ప్రజలలో శాంతి అహింసను ప్రబోధించిన మహెూన్నత వ్యక్తి మహాత్మా గాంధీ నేటి తరానికి స్ఫూర్తిదాయకమని వాల్మీకి విజ్ఞాన కేంద్రం ఉపాధ్యాయులు వేదుల జనార్ధన రావు అన్నారు.

వంక వారిగూడెంవాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల నందు గురువారం మహాత్మా గాంధీ 77వ వర్ధంతిని పురస్కరించుకొని అమరవీరుల సంస్మరణర్థం పాఠశాల ఆవరణలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పుష్ప మాలార్పణ చేసి నివాళులర్పించారు. ఈ ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులు దేశానికి చేసిన గొప్ప సేవలను గూర్చి విద్యార్థులకు వివరించారు. నేటితరం విద్యార్థులు చరిత్రను నేర్పే పుస్తకాలు గ్రంథాలను చదివి త్యాగధనుల చరిత్రను తెలుసుకొని వారి స్ఫూర్తిగా నడవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.గౌరీ శ్రీ,వి కామేశ్వరి,వివి మనోహర్ రెడ్డి, పి. అమల, పండు భవాని, తెల్లం కృష్ణవేణి, సాయి జగదాంబికా, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీ మార్గం అనుసరణీయం

**– జిల్లా రెవిన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు**



**భీమవరం,మేజర్‌న్యూస్:** జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహానికి గురువారం పూలమాలలు జిల్లా రెవిన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జాతి సమగ్రతను ఐక్యతను నిలబెట్టేందుకు మహాత్మ గాంధీ అనుసరించిన మార్గం అందరికీ ఆదర్శమైందన్నారు. 200 సంవత్సరాల బ్రిటిష్ పాలనను ఎదిరించి పోరాడిన ఘనత గాంధీజీ ది అన్నారు. గాంధీజీ జీవితం మన అందరికీ ఆదర్శం అన్నారు. భారతదేశ స్వాతంత్రానికి గాంధీజీ చేసిన అహింసాయుత పోరాటం దేశ ప్రజలకే కాదు ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. గాంధీజీ జీవిత ఆదర్శాలు ప్రపంచ మానవాళికి మార్గదర్శకం అని డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి జివిఆర్‌కెఎస్ ఎస్.గణపతిరావు, జిల్లా కలెక్టరేట్ ఏఓ చంద్రశేఖర్, జిల్లా విద్యాశాఖ ఏడి ఎన్.సత్యనా రాయణ, సూపరింటెండెంట్ తిరుపతి రాజు,వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు,బాలికల,భద్రత హక్కుల కల్పనకు అభయ రక్షణ దళం కృషి




**భీమడోలు,మేజర్ న్యూస్:** మహిళలు, బాలికల సామాజిక ,న్యాయ ,భద్రత హక్కుల కల్పనకు అభయ రక్షణ దళం పనిచేస్తుందని, భీమడోలు ఎస్సై సుధాకర్ అన్నారు. దీని ప్రచారం కోసం ప్రత్యేకించిన అభయ వాహనం గురువారం పూళ్ళ గ్రామంలో పర్యటించింది. దీనిలో భాగంగా పూళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వాహనాలతో ప్రయాణిం చేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, దీనికోసం అవసరమైన పత్రాలు, హెల్ప్ లైన్ సేవలు, గుడ్ బ్యాడ్ టచ్ గురించి వివరించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బందితో పాటు, పాఠశాలకు చెందిన అధ్యాపకులు పాల్గొన్నారు.

## అనుమానంతో భార్యను హత్య చేసిన భర్త



**లింగపాలెం,మేజర్‌న్యూస్:** భార్యపై అనుమానంతో భర్త కిరాతకంగా కత్తితో నరికి చంపిన సంఘటన లింగపాలెం మండలం మఠంగూడెం గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన జె.మారేశ్వరరావు భార్య నాగమణిపై అనుమానంతో గొడవ పడుతుండేవాడు. బుధవారం రాత్రి మద్యం సేవించిన మత్తులో భార్యనిద్రిస్తున్న సమయంలో తాటాకులు నరికే కత్తితో కిరాతకంగా నరికాడు. మెడపై వీపుపై బలమైన గాయలవడంతో అక్కడికక్కడే మృతి చెందింది. స్థానికుల సమాచారంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. వివరాలు సేకరించారు. భర్తను అదుపులోకి తీసుకున్నారు. సీఐ రవీంద్ర నాయక్ ధర్మాజీగూడెం ఎస్ఐ వెంకన్న బాబు,క్లూస్ టీం నిపుణులు వచ్చి దర్యాప్తు చేపట్టారు. ఈ దంపతులకు కూతురు,కొడుకు ఉన్నారు. కూతురుకు వివాహం అయింది.

# పరిమళ్ళలో విద్యాదాత మూర్తి రాజు విగ్రహావిష్కరణ



పెంటపాడు,మేజర్ న్యూస్ : పెంటపాడు మండలం పరిమళ్ళ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని విద్యాదాత,ఉన్నత పాఠశాల వ్యవస్థాపకులు చింతలపాటి మూర్తి రాజు విగ్రహావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో విగ్రహం దాత విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కనుమూరి సుబ్బరాజు, జిల్లా సర్వోదయ మండలి ప్రధాన కార్యదర్శి ఇందుకురి ప్రసాద రాజు,కార్యదర్శి సాగిరాజు జానికి రామరాజు, ఉప సర్పంచ్ ఇందుకూరి నాగ రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాంతి శ్రీ,పేరెంట్స్ కమిటీ చైర్ పర్సన్ మొఖమట్ల నాగ దేవి జనసేన మండల వైస్ ప్రెసిడెంట్ సుంకర యేసు, విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి రామరాజు పాల్గొన్నారు. ముందుగా గాంధీ విగ్రహం కు ఖద్దరు దండ వేసి నివాళులు అర్పించారు. అనంతరం మూర్తిరాజు విగ్రహంను ఇందుకూరి ప్రసాద రాజు,విగ్రహం దాత కనుమూరి సుబ్బరాజులు కలసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ మూర్తి రాజు 1964లో పరిమళ్ళలో హై స్కూల్ స్థాపించారని తెలిపారు. విద్యావకాశం అందరికీ కల్పించిన విద్యా దాత అని కొనియాడారు. పాఠశాల కోరిక మేరకు మైక్ కొనుగోలుకు మరో 12 వేల రూపాయలు విరాళంను కనుమూరి సుబ్బరాజు ప్రకటించారు.

## మహిళల బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో సెయింట్ థెరిస్సాకు ప్రధమ బహుమతి



**మేజర్ న్యూస్ :** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ పరిధిలో అంతర్ కళాశాల మహిళల బాల్ బ్యాడ్మింటన్ పోటీలు జనవరి 24 వ తారీకున ఎస్.వి.డి గవర్నమెంట్ డిగ్రీ కళాశాల నిడదవోలులో జరిగాయి. అందులో సిహెచ్.ఎస్. డి. సెయింట్ థెరిస్సా కళాశాల విద్యార్థినులు ప్రధమ బహుమతి అం దుకున్నారు. వీరిలో జి.పూజ, జి.పుణ్య,పి.నాగ వినయ శ్రీ అలగప్ప విశ్వవిద్యాలయము కారేపూడి (తమిళనాడు)లో జరగబోయే ఆల్ ఇండియాఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్ కు ఎంపిక అయ్యారు అని మేజర్.డా.పి.ఎమ్.సెలిన్ రోజ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి తెలిపారు. వీరికి టీం మేనేజర్గా కుమారి కె.శ్యామల వ్యవహరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ సిస్టర్.పి.మెర్సి, పరీక్షల విభాగాధిపతి డా.సిస్టర్' సుశీల , ఉప ప్రధానాచార్యులు డా.సిస్టర్ మరియా క్రిస్టియా, ఇతర అధ్యాపకులు మేజర్. డా.పి.సెలిన్ రోజ్ గారిని, వ్యాయామ అధ్యాపకురాలు కుమారి శ్యామల చేసిన కృషిని అభినందించారు.

# పేద విద్యార్థికి ఆర్థిక సహాయం



**పాలకొల్లు,మేజర్న్యూస్:** భీమవరం పట్టణానికి చెందిన గనిరాజు ధనుంజయ వర్మ కేజీ ఆర్ ఎల్ కాలేజీలో నాలుగవ సంవత్సరం బి.ఫార్మసీ చదువుతున్నాడు. మెరిట్ విద్యార్థి, తండ్రి లేక ఆస్తులు లేక సెలవు దినాలలో పనికి వెళ్ళి కష్టపడి వచ్చే ఆదాయంతో కుటుంబాన్ని పోషించికుని ఇతను చదువు కొనసాగిస్తున్నాడు. ఈ విషయాన్ని గమనించి వేగేశ్న బదరినారాయణ రాజు కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ పాలకొల్లు అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు దృష్టికి తీసుకువచ్చారు, ఆయన వెంటనే స్పందించి సంస్థ నుంచి రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

ఈ కార్యక్రమంలో వసుధ ఫౌండేషన్ కన్వీనర్ పెన్మత్స బుద్ధరాజు పాల్గొన్నారు.గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డు రాకూడదు అనే ఉద్దేశ్యంతో అనేక మంది పేద విద్యార్దులకు, క్రీడాకారులకు మా సంస్థ ద్వారా ,మా వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం చేస్తున్నాం అన్నారు. గాంధీ భగవాన్ రాజు చేసిన సహాయానికి వేగేశ్న బదరినారాయన రాజు,సహాయం పొందిన విద్యార్థి జి.ధనంజయ వర్మ కృత్ఞతలు తెలియ చేశారు.

# ఏలూరు సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్కు అంతరాయం

**ఏలూరు,మేజర్న్యూస్ :** 33 కేవి ఏలూరు సబ్ స్టేషన్లో మరమ్మతులు చేయుటకు 31వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగునని ఎపి ఇపి డిసి ఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆపరేషన్ కె.ఎం.అంబేద్కర్ తెలిపారు.

రామకృష్ణ పురం, గులాబీ తోట,నెహ్రూ కాలనీ, విజయ గార్డెన్స్,మినీ బై పాస్,పవర్ పేట,పాత బస్టాండ్, గూడ్స్ షెడ్ రోడ్డు, వసంత మహల్ సెంటర్, పడమరవీది ,గొల్లయ గూడెం, సుబ్రహ్మణ్యం కాలనీ , వంగాయగూడెం ,గాంధీ కాలనీ పరిసర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఆయన తెలిపారు. కనుక వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

## పీహెచ్ఎన్ వెంకటసుబ్బమ్మ సేవలు అభినందనీయం



**పెదవేగి,మేజర్న్యూస్ :** పెదవేగి పాథమిక ఆరోగ్య కేంద్రం లో పీ హెచ్ ఎన్గా వెంకట సుబ్బమ్మ అందించిన వైద్య సేవలు అభినందనీయం అని వైద్య సిబ్బంది కొనియా డారు. పీహెచ్సిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నర్స్గా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందిన ఘంటసాల వెంకట సుబ్బమ్మకు బుధవారం పెదవేగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది ఘనంగా సన్మానిం చారు.ఈ సందర్భంగా పెదవేగి ప్రాథమిక కేంద్ర వైద్యాధి కారులు డాక్టర్ మాధవి,డాక్టర్ పూర్ణిమ,డాక్టర్ ప్రత్యూష ,డాక్టర్ మల్లిఖార్జున్ ,సి హెచ్ ఓ లు రోజ్ మేరీ,అలివేలు మంగ, మెడికల్ అండ్ హెల్త్ రాష్ట్ర నాయకులు విజయ్ వర్ధన్ తదితరులు తదితరులు సన్మాన గ్రహీత వెంకట సుబ్బమ్మ సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీత వెంకట సుబ్బమ్మ మాట్లాడుతూ తన విధి నిర్వహణలో నాకు సహకరించి ఆదరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫార్మాసిస్ట్ డాని ,స్టాఫ్ నర్స్ లు మండల ఏ ఎన్ ఎంలు, మేల్ వర్కర్లు మురళీ ,వేణు,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ కన్న కలలను సాకారం చేయాలి



భీమడోలు,మేజర్స్యూస్: గ్రామ స్వరాజ్యం కోసం మహాత్మా గాంధీ కన్న కలలను సాకారం చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పొలసానిపల్లి గ్రామ సర్పంచ్ షేక్ రహీమా బేగం హుసేన అన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి జయ రామకృష్ణ ఆధ్వర్యంలో గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్, ఇతర ప్రముఖులు గాంధీ చిత్రపటానికి పూలమాలలను వేసి సత్కరించారు. ఇదేవిధంగా భీమడోలు గాంధీ బొమ్మ సెంటర్లో. కాంగ్రెస్ నాయకులు యర్రంశెట్టి ఏడుకొండలు ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించారు.

## కుష్టు వ్యాధిని తొలి దశలోనే గుర్తించాలి



**భీమడోలు,మేజర్ స్యూస్:** కుష్టు వ్యాధిని తొలి దశలో గుర్తించి సరైన చికిత్స పొందడం ద్వారా అంగవైకల్యాన్ని అధికమిం చడంతోపాటు, ఆరోగ్యవంతులుగా కొనసాగవచ్చునని గుండు గొలను ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ శ్రీ లక్ష్మి అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించుకొని గుండుగొలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది కుష్టు వ్యాధి నివారణ పై అవగాహన కార్యక్రమాన్ని ఆరోగ్య కేంద్రంలో గురువారం నిర్వహించారు. ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పురవీధులలో ర్యాలీని నిర్వహించారు. కుష్టు వ్యాధి నివారణకు సంబంధించిన నినాదాలతో ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు కుష్టు వ్యాధి నివారణకు అవసరమైన మందులు, చికిత్సకు నిపుణులైన వైద్యులు మరియు సిబ్బంది అందుబాటులో ఉన్నారని, వీరి సేవలను వినియోగించుకోవాలని. కోరారు.

# అహింస మార్గంలో పోరాడిన జాతిపిత మహాత్మా గాంధీ



**కలిదిండి,మేజర్ న్యూస్ :** సత్యాగ్రహమే ఆయుధంగా అహింస మార్గంలో పోరాడి యావత్ భారతజాతికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు అందించిన జాతిపిత మహాత్మా గాంధీ అని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అం డ్రాజు శ్రీనివాసరావు పేర్కొన్నారు. కలిదిండి మండలం మట్ట గుంట గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భ ంగా గాంధీజీ చిత్రపటమునకు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఆయన మాట్లాడుతూ కుల మతాలకు విద్వేషాలు లేని దేశాన్ని ఆకాంక్షించి గ్రామ స్వరాజ్యం తోనే దేశ అభివృద్ధి సాధించగలమని, అప్పటి దేశ పేదరిక పరిస్థితులను గుర్తు చేసే విధంగా చేతి కర్ర నేత బట్ట కట్టి మురికివాడలను శుభ్రం చేశారన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తిరుమాని చిన్ని కృష్ణ,బస్వాని హేమ సుందర నరసింహా వర్మ, బళ్లా రాజు, తిరుమలశెట్టిఈశ్వర పరశురాముడు,తదితరులు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీ ప్రపంచానికే ఆదర్శం



**కైకలూరు,మేజర్ న్యూస్ :** జాతిపిత మహాత్మా గాంధీ 67వ వర్ధంతి సందర్భంగా కైకలూరు గ్రామ పంచాయతీ ఆవరణలో మహాత్మ గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మేరీ నవరత్న కుమారి మాట్లాడుతూ అహింసా సిద్ధాంతాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడని. గాంధీజీ అహింసా మార్గంలో బ్రిటీష్ పాలకులను పారద్రోలి దేశానికి స్వాతంత్రం సాధించి పెట్టారన్నారు.దేశ కీర్తి, ప్రతిష్టలను ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు గాంధీజీ సిద్ధాంతాలు యావత్ ప్రపంచానికి ఆదర్శప్రాయమన్నారు. స్వాతంత్ర్య సమయంలో తాను నమ్మిన అహింసా సిద్ధాంతాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటి ఆచరించేలా కృషి చేసిన మహాత్మాగాంధీ అని నవరత్నకుమారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బుడసాహెబ్ ట్రస్ట్ ఎండి గాలిబ్ బాబు, వార్డు సభ్యులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్ధి రాజశేఖర్ విజయానికి కృషి చేద్దాం



భీమవరం,మేజర్ న్యూస్: నియోజకవర్గ ఎన్డీఏ కూటమి బిజెపి,టిడిపి, జనసేన పార్టీల ముఖ్య నాయకుల సమావేశం భీమవరం చాంబర్ ఆఫ్ కామర్స్ భవనములో ఎమ్మెల్సీ ఎన్నికల అవగాహన సమావేశమును జిల్లా టిడిపి అధ్యక్షుడు ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా మంతెన రామరాజు మాట్లాడుతూ కుటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంను అత్యధిక ఓట్లతో గెలిపిద్దామని అందుకు ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలన్నారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ ఫిబ్రవరి 27వ తేదీన నిర్వహించబోవు ఉమ్మడి తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరంకి మొదటి ప్రాధాన్యత ఓటు వేయించడానికి కూటమి నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యురాలు నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ ఫిబ్రవరి 27న నిర్వహించే ఉమ్మడి గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి విజయం తథ్యమని భీమవరం నియోజకవర్గంలో అత్యధికంగా పట్టభద్రుల ఓట్లను చేర్పించిన నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ క్లస్టర్ యూనిట్ బూత్ల వారీగా ఎన్నికల ప్రచారం నిర్వహించాలన్నారు. ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం మాట్లాడుతూ తన విజయానికి ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సమయం తక్కువగా ఉన్నందున ప్రతి ఒక్క పట్టభద్రుల ఓటర్ల వద్దకు బూత్ ఏజెంట్లు, నాయకులు వెళ్లి మొదటి ప్రాధాన్యత ఓటును అభ్యర్థించాలని కోరారు. భీమవరం నియోజకవర్గ టిడిపి పరిశీలకుడు దాసరి ఆంజనేయులు మాట్లాడుతూ గత ఎన్నికలలో అభ్యర్థుల విజయానికి కృషి చేసిన విధంగా ప్రతి ఒక్కరు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఐక్యమత్యంతో పనిచేసి విజయం సాధించాలన్నారు. ఉమ్మడి గోదావరి జిల్లాల ఎన్నికల పరిశీలకుడు ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి నాయకులకు ఎన్నికల నిర్వహణ ప్రక్రియ అభ్యర్థి విజయానికి సంబంధించిన వ్యూహాలను వివరించారు ఈకార్యక్రమంలో ఉమ్మడి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు జిల్లా బిజెపి అధ్యక్షురాలు శ్రీదేవి టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి టిడిపి రాష్ట్ర కార్యదర్శులు కోళ్ల నాగేశ్వరరావు వేండ్ర శ్రీనివాస్ నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కాగిత సురేంద్ర జనసేన జిల్లా కార్యదర్శి పట్టణ అధ్యక్షుడు చనమల్ల చంద్రశేఖర్ ఎన్డీఏ కూటమి మండల పట్టణ పార్టీల అధ్యక్ష కార్యదర్శులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు గూడూరి సుబ్బారావు కొల్లేపర శ్రీనివాస్ వీరవల్లి శ్రీనివాస్ రేపు వెంకన్న కవూరు పృధ్వీశంకర్ బాలాజీ మోకా శ్రీనివాస్ కత్తుల నీలేంద్ర వెండ్ర దివాకర్ రాట్నాల సత్యనారాయణ నాయకులు కార్యకర్తలు, అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులందరికి ఇళ్లు ఇవ్వాలి

**– సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్**



**ఏలూరు,మేజర్ న్యూస్:** వ్యవసాయ కార్మిక సంఘం,భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ),ఏలూరు 28వ డివిజన్ శాఖ కార్యదర్శి మావూరి విజయ,బి. కె.ప్రసాద్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు ఇంటి స్థలాలను పెంచి ఇవ్వాలని అర్జీల నమోదు కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా పేదవాళ్లకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇళ్ల స్థలం ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు అధికారం చేపట్టి ఎన్నికలు ఎనిమిది నెలలు గడుస్తున్న పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. టిడ్కో ఇళ్లకు సంబంధించి నిర్మాణం పూర్తయిన వాటిని మౌలిక వసతులు కల్పించి లబ్ధిదారులకు తక్షణమే అందించాలని, ఇంకా అనేకమంది ఏలూరు పరిసర ప్రాంతాల్లో ఇల్లు మంజూరు కానీ లబ్ధిదారులందరికీ ఇళ్లు మంజూరుకు చేయుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అందులో భాగంగా ఫిబ్రవరి 10వ తేదీన పూర్తి చేసిన అర్జీలను జిల్లా కలెక్టర్‌కి అందించే కార్యక్రమంలో లబ్ధిదారులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇళ్ల స్థలాలను లబ్ధిదారులకు తక్షణమే అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుని,ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్,జిల్లా కార్యవర్గ సభ్యురాలు కొండేటి బేబి, సమితి సభ్యులు బళ్లకనక దుర్గారావు,బి.శ్రీదేవి, గొర్లి స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# స్పర్శతో కుష్టు వ్యాధిపై మరింత అవగాహన

**– జిల్లా లెప్రసీ ఎయిమ్స్ టిబి ఆఫీసర్ డాక్టర్ నాగేశ్వరరావు**



**దెందులూరు,మేజర్ న్యూస్:** స్పర్శ కార్యక్రమంతో కుష్టి వ్యాధిపై సమాజంలో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఉందని జిల్లా లప్రసి ఎయిమ్స్ టిబి ఆఫీసర్ డాక్టర్ ఎం నాగేశ్వరరావు అన్నారు గురువారం వేగవరం డామియల్ లెప్రసీ సెంటర్లో హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సత్యానందం సిస్టర్ రోసి ఆధ్వర్యంలో స్పర్శ కార్యక్రమం ప్రారంభించారు ఈ సందర్భంగా డాక్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ స్పర్శ కార్యక్రమం గురువారం నుంచి వచ్చే నెల 13వ తేదీ వరకు జరుగుతుందన్నారు. కుష్టి వ్యాధి పూర్తిగా మందులతో తగ్గుతుందన్నారు. చర్మంపై స్పర్శ లేని మచ్చలు మందమైన మెరిసే జిడ్డు గల చర్మం ముక్కు నుంచి తరచూ రక్తం కారటం కనుబొమ్మలు కనురెప్పలు ఊడిపోవడం ముక్కు దిబ్బడ కట్టడం కాళ్లు చేతులు తిమ్మిర్లు రావడం అరచేతులు అరికాళ్ళలో స్పర్శ లేకపోవడం చేతుల నుంచి వస్తువులు జారిపోవడం కాళ్ల నుంచి చెప్పులు జారిపోవడం కుష్టు వ్యాధి లక్షణాలు అన్నారు. వేగవరం ఆర్సీఎం చర్చి ఫాదర్ మోజస్ డామేన్ లెప్రసీ సెంటర్ రోసి మాట్లాడుతూ కుష్టు వ్యాధి లక్షణాలు గుర్తిస్తే నిర్లక్ష్యం చేస్తే అనేక అనారోగ్యాలు దరిచేరతాయి అన్నారు సిగ్గుపడకుండా సరైన సమయంలో మందులు వాడి వ్యాధిని నయం చేసుకోవాలన్నారు. డామియల్ లెప్రసీ సెంటర్లో బాధితులకు మందులు చెప్పులు దుస్తులను డాక్టర్ నాగేశ్వరరావు ఫాదర్ మోజెస్ సిస్టర్ రోసి హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సత్యానందం పంపిణీ చేశారు. మహాత్మా గాంధీకి నివాళులు జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఫోటోకు జిల్లా అధికారి డాక్టర్ నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు భారత వానికి ఆయన చేసిన సేవలు కొనియాడారు.

## ఏసుక్రీస్తు ప్రేమ, దయ, గుణాలు అందరికి మార్గదర్శకాలు



**ఏలూరు,మేజర్ న్యూస్:** విమోచకుడు పిలుచుచున్నాడు ప్రార్థన మందిరం వారి 20 వ వార్షికోత్సవానికి మందిర నిర్వాహకుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరైన ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు, మాల కార్పోరేషన్ డైరెక్టర్,టిడిపి రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు స్థానిక 18వ డివిజన్ వంగాయగూడెంలోని మహేశ్వరి కాలనీలో ఉన్న విమోచకుడు పిలుచున్నాడు ప్రార్థనా మందిరం వారి 20వ వార్షికోత్సవ మహోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.. మధు ఫౌండేషన్ అండ్ ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు రెవ.పి.మధు కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ ముందుగా ఈ ప్రార్థన మందిరం ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న దైవ జనులకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులోనూ మరెన్నో సేవా కార్యక్రమాలు ఈ మందిరం వారు నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు.. ఏసుక్రీస్తు ప్రేమ, దయ, గుణాలు ప్రజలందరి జీవితాలకు మార్గదర్శకమని అన్నారు. ఈ వార్షికోత్సవ వేడుకల్లో రెవ.పూనూరు శామ్యూల్, సంఘస్తులు మిరియాల రాజు,హరి, నల్లమిల్లి శంకర్, లంకపల్లి ప్రవీణ్, జకరయ్య , 18వ డివిజన్ జనసేన ఇంచార్జ్ పల్లి విజయ్, స్థానిక నాయకులు భూపతి ప్రసాద్, దాసరి బాబి, పల్లి రాజా, మెండ విజయ్, వాసే లహరి, చింటూ, సాగర్, బెజవాడ స్వరూప్, రాజేష్, వరుణ్ భారీ సంఖ్యలో దైవజనులు, క్రైస్తవ మత పెద్దలు,మహిళ సోదరి మణులు తదితరులు పాల్గొన్నారు.

## బాలోత్సవంలో శ్రీ సరస్వతి విద్యానికేతన్ విద్యార్థులకు బహుమతులు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక పుష్పలీలా నగర్ శ్రీ సరస్వతి విద్యా నికేతన్ విద్యార్థులు ఈనెల 24,25 తేదీన జరిగిన బాలోత్సవంలో ప్రతిభ కనబరిచినారు. బాలికలు విభాగంలో తెలుగు కథా రచయిత,చిత్రలేఖనం, సందేశాత్మక గీతాలాపన బృందం,సోలో సందేశాత్మక గీతాలు,నృత్యంలో ప్రతిభ చాటారు. స్థానికంగా జరిగిన కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా ఆలపాటి నాగేశ్వరరావు,యార్లగడ్డ నిర్మల, గుడిపాటి నరసిం హారావు, గూడుపూడి నరసింహారావు పాల్గొని గెలుపొందిన జొన్నలగడ్డ ధన జయంతి,చింతాడి యుక్త సౌమ్యశ్రీకి బహుమ తులను అందజేశారు. ఈకార్యక్రమంలో కరస్పాండెంట్ గడిపూడి పద్మజ,డైరెక్టర్ యాండ్ర ఉదయ్ కుమార్, టీచర్లు,తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని అభినందనలు తెలిపారు.

## ఆత్మహత్యాయత్నాన్ని అడ్డుకొని కాపాడిన ఏలూరు పోలీసులు



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూ రు పోలీస్ కంట్రోల్ రూమ్ 112 నకు రాబడిన సమాచారం మేరకు వెంటనే ఏలూరు టూ టౌన్ పోలీసులు స్పందించి ఆత్మహత్యా ప్రయత్నం చేసుకున్న వ్యక్తిని కాపాడారు. ఏలూరు నాగేంద్ర కాలనీకి చెందిన నర్రా గోపి పాత బస్టాండ్ సమీపంలో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నం చేశాడు. స్థానికుల 112 కు సమాచారం ఇవ్వగా ఘటనా స్థలానికి చేరుకుని యువకుడిని కాపాడిన ఎస్సై ఏలేటి దానం కానిస్టేబుల్ సుందర్ రాజు. ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో యువకుడు ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించినట్టుగా గుర్తించిన పోలీసులు ఆత్మహత్య ప్రయత్నం చేసినటువంటి వ్యక్తికి కౌన్సిలింగ్ నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.దానిపై కుటుంబ సభ్యులు ఏలూరు టూ టౌన్ పోలీసులకి కృతజ్ఞతలు తెలిపారు.